# టెన్ష్

ముద్రగడ సూర్యప్రకాశరావు

సుందర్రామయ్య వడుస్తున్నాడు.

మిట్టమధ్యాహ్నావు మండుటెండలో, వేడెక్కిన పెనం లాంటి రోడ్డుమీద,చిరిగిపోయిన చెప్పులతో నడుస్తున్నాడు. బాధ్యతలు, అప్పులవాళ్ళులా నెత్తిమీద కూర్చోగా, మోయలేక మోస్తూ, 'కూతురి పెళ్ళి ఎలా జరుగుతుందో'అన్న ఆలోచనల బరువు,కిందకు దిగలాగేస్తూ వుంటే, బురదలో నడుస్తున్న మనిషిలా భారంగా అడుగులేస్తూ నడుస్తున్నాడు.

కూతురు సుందరి పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకోవడం జరిగింది. పెళ్ళింకా వెలరోజులు కూడా లేదు. ఇప్పటికింకా బంగారం వస్తువులు చేయించడం కానీ, పెళ్ళిబట్టలు తీసుకోవడం కానీ, వియ్యంకుడు పరమేషం 'కండిషన్' ప్రకారం, కట్నం డబ్బు రెండ్నెల్లముందే ఇచ్చేయడం కానీ, ఏదీ చేయలేకపోయాడు. తన కొడుక్కి, అతని కాబోయే మామగారిస్తానన్న కట్నం డబ్బింకా చేతిలో పడలేదు. తను అమ్మకానికి పెట్టిన జాగాకు కానీ, ఇంటికి గాని సరైన బేరం కుదరలేదు. తన అవసరాన్ని కనిపెట్టిన అవతలి వాళ్ళు గీసిగీసి బేరం ఆడుతున్నారు. అయితే నష్టానికైనా సరే అమ్మేయాలి, లేదా ఎవిరిదగ్గరైనా ఆప్పైనా చేయాలి. అప్పు కోసమని చాలామంది దగ్గరకెళ్ళి అడిగాడు. ఇళ్ళుగాని, జాగాగాని తనఖా పెడితే ఇస్తామన్నారు. ఇల్లుగాని, జాగా గానీ తనఖా పెట్టేస్తే? ఈలోగా బేరం సెటిలయిపోతే అమ్మడం కుదరదు. ఓ షావుకారు రెండుమూడుసార్లు తిప్పించి, నాలుగోసారి మరి నాలుగురోజులు పోయాక రమ్మనాడు. ఈరోజే ఆ మరో నాలుగోరోజు. పన్నెండు దాటాక వస్తే ఖాళీగా వుంటాం' అన్నాడు. అందుకే ఇంతెండలో



బయల్దేరాల్సి వచ్చింది. ఈరోజైనా ఇస్తాడో లేక మరి నాలుగు రోజులు పోయాక రమ్మంటాడో?'

ఆలోచనల్లో మునిగి తేలుతున్న సుందర్రామయ్య ఎదురుగావస్తున్న వ్యక్తిని ఢీకొనబోయాడు. అతను మరెవ్వరో కాదు కాబోయే వియ్యంకుడు పరమేశమే. కావాలనే పరమేశం ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. 'ఏంటయ్యా బావా? ఎంటలా గుద్దుకుని వెళ్ళిపోతున్నావు? ఎదురుగా 'వస్తున్నవాళ్ల ఎవరం నీకు కనిపించడం లేనట్టుంది. గొడుగులోకి రా.. పైన ఎండ మాడ్చేస్తుంది' అన్నాడు నవ్వుతూ.

'పరాగ్గా వస్తున్నాను పరమేశం. చూసుకోలేదు సారీ!' అన్నాడు సుందర్రామయ్య.

'ఇప్పుడు మీ ఇంటికేనయ్యా బయల్దేరి వస్తున్నాను. ఇందాక కంసాలి వచ్చాడు. 'ఏంటండీ బాబూ! పెళ్ళి రోజు దగ్గరపడింది. వస్తువులు బెత్తాయించేసారు కానీ, బంగారం ఇంకా ఇవ్వనేలేదు. బంగారం లేకుండా ఏం పెట్టి వస్తువులు చెయ్యమన్నారు? టైముకి అందించడం చాలా కష్టం. ముందుగా చెప్పడం నా ధర్మం అని చెప్తాను ఆతర్వాత మీ యిష్టం' అని చెప్పేసి వెళ్ళాడు. ఆ వెంటనే ఇలా పరుగెత్తుకొచ్చేసాను . ఆ కట్నం డబ్బేదో నా మొఖాన పడేస్తే బంగారం కొంటాను' అన్నాడు పరమేశం.

'నాకు రావలసిన డబ్బు ఇంకా చేతిలో పడలేదయ్యా బావా! డబ్బు గురించే తిరుగుతున్నాను' అన్నాడు సుందర్రామయ్య నుదుట పట్టిన చెమటను కండువాతో తుడుచుకుంటూ.

'డబ్బు గురించి నీక్కూడా ఇబ్బందేనా? భలేగా మాట్లాడతావయ్యా!' లౌక్యంగా నవ్వుతూ అన్నాడు పరమేశం.

'గొడుగులో వున్న వాడివి. ఎండబాధ నీకేం తెలుస్తుందిలే! అనుకోని ఇబ్బందులు వచ్చిపడ్డాయి' అన్నాడు సుందర్రామయ్య.

'మా అబ్బాయి కట్నం రెండ్నెల్ల ముందే ఇచ్చేస్తానన్నారుగా' అడిగాడు పరమేశం.

'అన్నట్టుగా వాళ్ళిచ్చేస్తే.. నాకీ బాధే వుండకపోను. వాళ్ళకూ అందాల్సిన డబ్బేదో అందలేదట. అందుకే ఇలా తిరగాల్సి వస్తున్నది' అన్నాడు.

'వాళ్ళు నిన్ను తిప్పుతుంటే, నువ్వు నన్ను తిప్పుతున్నావు' వ్యంగ్యంగా అన్నాడు పరమేశం. ఆ మాట సూటిగా తగిలింది సుందర్రామయ్యకు.

'ఎంతమాటన్నావు పరమేశం. చేతిలో వుంటే నీకివ్వకుండా వుంటానా? నా తల తాకట్టు పెట్టయినా సరే, ఈలోగా ఆ డబ్బు తెచ్చి నీకిచ్చేస్తాను. ఇప్పుడో చోటు కెళుతున్నాను. కుదిరితే అక్కణ్ణించి అలాగే తెచ్చి ఇచ్చేస్తాను' బాధను అణుచుకుంటూ అన్నాడు.

'అబ్బాయికి కోరికోరి ఎన్నో సంబంధాలు వచ్చాయి. ఎంతైనా కట్నం ఇస్తామని ఎంతోమంది ఇంటిచుట్టూ తిరిగారు. అన్నీ కాలదన్నుకుని మీ సంబంధానికి సిద్ధపడ్డాను సరే! అలాగే కానియ్యి. నీకోసమే ఎదురుచూస్తూ ఇంటిదగ్గరే కాసుక్కూచుంటాను' దురుసుగా అని విసురుగా వెళ్ళిపోయాడు పరమేశం.

వెళ్ళిపోతున్న వియ్యంకుడి వైపు చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చి బయలుదేరాడు సుందర్రామయ్య.

ఇంతవరకు జరిగిన దానికి, ముందు జరిగిన కథేంటంటే...

పరమేశం సుందర్రామయ్యకు దూరపు బంధువు. ఓ పెళ్ళిలో సుందర్రామయ్య కూతురు బాలా త్రిపురసుందరిని, పరమేశం కొడుకు సుదర్శనం చూసి, మనసు పారేసుకుని, కాస్సేపు ప్రేమగీతాలు పాడుకుని, ఆనక తల్లిదండ్రికి ఆ అమ్మాయిని చూపించి, తాపిష్టపడ్డ సంగతి చెప్పాడు.

"ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు సుందర్రామయ్య కూతుర్రా!.. ఆ అమ్మాయి, ఆ పిల్ల ఎంత బాగా పాటలు పాడుతుందనుకున్నావు? మొన్న విడిదింట్లో, ఆ పిల్లచేత పాటలు పాడించుకున్నాం. ఎంతో చక్కగా, అందంగా కుందనపు బొమ్మలా వుంటుంది. ఆ పిల్లయితే నాకూ ఇష్టమే. అందరితో ఎంతో కలివిడిగా, సరదాగా వుంటుంది అమ్మాయి' అంది పరమేశం భార్య పంకజం ఎంతో సరదాపడిపోతూ.

"ఏంటి? నువ్వుకూడా వాడికి వత్తాసు పలుకుతున్నావు? సుబ్బరంగా బోలెడంత కట్నం ఇస్తాం అంటూ వస్తున్న సంబంధాల్ని వదిలేసుకుని, ఈ పిల్లను చేసుకుంటానంటావేమిట్రా? నీకు మతిగాని పోయిందా? అందంగా వుండగానే సరిపోతుందా? గుణం ప్రధానం కానీ' అంటూ కేకలేసాడు పరమేశం.

'ఆ పిల్ల గుణానికేం? బంగారంలాంటి పిల్ల.. అయినా ఆ కుటుంబం ఎలాంటిది? ఎంతో మర్యాదస్తులు. ఎంత అదృష్టం చేసుకుంటే, అలాంటి కోడలు దొరుకుతుంది? ఎప్పుడూ డబ్బు.. డబ్బు.. డబ్బు.. ఆ డబ్బు గురించే ఆలోచన. పిల్ల ఎలాంటిదైనా పట్టించుకోరు, గుమ్మంలో అడుగుపెట్టిన నాల్రోజులకే వేరు కాపురం పెట్టించే కయ్యాలమారి అయినా ఫర్వాలేదు మీకు..' భర్త మీద విరుచుకుపడింది పంకజం.


'అమ్మో! తల్లీ కొడుకులు ఇద్దరూ ఏకం అయిపోయారు. ఇక లాభం లేదని తోకముడిచాడు పరమేశం. మధ్యవర్తుల ద్వారా అడిగించాడు. 'మీ అమ్మాయిని పరమేశం కొడుక్కి ఇస్తారా? కుర్రాడు మంచియోగ్యుడు' అని.

తన గారాల కూతురి అందచందాలు, తెలివితేటలు, చురుకుదనం. కళాప్రావీణ్యం చూసి సంబంధాలు ఎగబడి వస్తాయి. అందర్లోకి అందగాడు, బాగా చదువుకుని మంచి పొజిషన్లో వున్నవాడు, సాంప్రదాయ కుటుంబంలోనించి వచ్చిన వాడు అయిన వ్యక్తిని ఎంచుకుని, అతనికే తన కూతుర్ని ఇచ్చి పెళ్ళి చేస్తాను' అనే భ్రమలో వుండిపోయిన సుందర్రామయ్య, ఆ మధ్యవర్తుల 'ప్రస్తావన'కు తన అంగీకారాన్ని తెలియజేయ లేకపోయాడు.

కన్న కలలన్నీ కరిగిపోయి, భ్రమలన్నీ వెల్లాచెదురైపోయి, వాస్తవాన్ని చవిచూడడానికి సుందర్రామయ్యకు రెండేళ్ళు పట్టింది. ఆడపిల్లలకు పెళ్ళి సంబంధం కుదరడానికి అందచందాలు, తెలివితేటలు, సంప్రదాయాలు, గుణం, మంచికుటుంబం.. ఇవే కాకుండా వీటన్నింటిని మించి హెచ్చుమొత్తంలో కట్నం.. ప్రాధాన్యత వహిస్తుందన్న 'సత్యం' అవ్వడతనికి అవగాహనకొచ్చింది.

అసలీ గొడవ, బాదరాబందీలు ఏవీ లేకుండా, అమ్మాయిపెళ్ళి అతని కజిన్ సిస్టర్ రామలక్ష్మి కొడుకు శివకుమార్‌తో జరిగిపోయేదే.. శివకుమార్ న్యూయార్క్‌లో డాక్టరుగా వుంటున్నాడు. రామలక్ష్మి దంపతులకు సుందరి రూపలావణ్యాలు, సౌమ్యత వాద్య, గాత్రసంగీతంలో ప్రావీణ్యం ఇవన్నీ ఎంతోగానో నచ్చాయి. ఈ కొండపల్లి బొమ్మను మా కోడల్ని చేసేసుకుని అమెరికా తీసుకుపోతాను. కోడలమ్మచేత సంగీత కచేరీలు చేయించి, మన భారతీయ సంగీత ప్రాభవాన్ని, సాంస్కృతిక వైభవాన్ని అమెరికాలో వెలుగొందేలా చేస్తాను. ఏమంటావన్నయ్యా? అనడిగింది రామలక్ష్మి

'అలాగేనమ్మా! శివకుమార్ లాంటి యోగ్యుడిని



అల్లుడిగా చేసుకోవడం కన్నా అదృష్టమా? మీరు మళ్ళీ ఇండియాకు రావడం ఏకంగా పెళ్ళికే అనుకోండి. ఈ సంబంధం ఖాయం' అన్నాడు సుందర్రామయ్య.

కానీ వాళ్ళు మన దేశంలో ఓ రెండు నెలల పాటు పెళ్ళిళ్ళు, పేరంటాలు చూసుకుని, చుట్టాలు, బంధువుల ఇళ్ళన్నీ తిరిగి న్యూయార్క్ చేరేసరికి అప్పటికే మేరేజ్ చేసేసుకుని, అమెరికన్ అమ్మాయితో ఇంట్లో కాపురం పెట్టేసిన కొడుకు, కోడల్ని తీసుకుని వాళ్ళను రిసీవ్ చేసుకోవడానికి ఎయిర్‌పోర్టుకొచ్చాడు.

ఎంతో సంబరంగా కొడుకుతో సుందరి గురించి చెబుదామని, ఎంతో ఆశగా వచ్చిన రామలక్ష్మి కొడుకుపక్కనున్న పిండిబొమ్మలాంటి అమెరికన్ కోడల్ని చూడగానే జరిగింది అర్థమయి నీరుకారి పోయింది.

కోపంతో కొడుకుతో కొద్దిరోజుల పాటు మాట్లాడడం మానివేసింది. ఇదేదీ లెక్కచేసే స్థితిలోలేదు కొడుకు. కొద్దిరోజులు శెలవుపెట్టేసి కోడల్తో హనీమూన్ అంటూ వెళ్ళి దేశాలు తిరిగొచ్చాడు.

సంగతులన్నీ రాసి జరిగిందానికెంతో బాధపడుతున్నాం అన్నయ్యా! వీడింతపని చేస్తాడనికలలో కూడా ఊహించలేదు. సుందరిని మా కోడలిగా చేసుకోలేకపోయి మేమెంతో నష్టపోయాం. మా బద్దాయికి ఆ గొట్టాంపేంట్ల అమెరికన్ అమ్మాయిలో ఏమందం కనిపించిందో, అందరిలాకాదని దాన్ని పెళ్ళిచేసుకుని కాపురంకూడా పెట్టేశాడు' అంటూ ఎంతో బాధను వ్యక్తం చేసింది రామలక్ష్మి.

సుందరికి సంబంధాల గురించి ప్రయత్నాలు ప్రారంభించాడు సుందర్రామయ్య. బంధువులకు, తెలిసిన వాళ్ళకు సంబంధాలు చూసి పెట్టండని చెప్పాడు. సంబంధాలు రావడం బాగానే వస్తున్నాయి. కానీ తీరా కట్నాల దగ్గర కొచ్చేసరికి ఆగిపోయేవి. తక్కువ కట్నం అంటూవచ్చిన సంబంధాలు వెనక్కెళ్ళిపోతుంటే, ఈ కట్నాలకు తక్కువ అంటూ 'కొలమానం' ఏంటో అర్థం కాక అల్లాడిపోయాడు. తను బాగానే కట్నం ఇస్తానంటున్నాడే మరి 'తక్కువ' ఏంటి? వాటికేది కరెక్ట్ ఎసెస్‌మెంట్? అని ప్రశ్నించుకున్నాడు. వాళ్ళడిగినంత అతి, నారీ కట్నాల్ని సమకూర్చలేని తన అసమర్థతకు తిట్టుకునేవాడు. డబ్బులేనప్పుడు 'ఎన్ని విలువలుండీ ఏం ప్రయోజనం' అని నిందించుకున్నాడు.

ఇలాంటి సమయం చూసి పరమేశం సుందర్రామయ్య దగ్గర చేరి సానుభూతిని వర్షించాడు. 'సుందరికి సంబంధం కుదిర్చే బాధ్యత నాదంటూ, ఆ ఇంటికి రాకపోకలు కొనసాగించాడు. తర్వాత సమయం చూసుకుని మనసులోని మాట బయటపెట్టాడు.

'సంబంధాల కోసం అక్కడా ఇక్కడా తిరుగుతూ ఇన్ని అవస్థలు పడడమెందుకు? నీ యిష్టం. కట్నం ఇవ్వాలనిపిస్తే ఇవ్వు. లేకపోతే మానెయ్యి. సుందరిని మా కోడలిగా చేసుకుంటాం. లాంఛనాలు, చీరసారెలు అన్నీ నీయిష్టమే. ఆలోచించుకో' అన్నాడు.

అన్ని సమయాలలోనూ మనం అనుకున్నట్టే జరుగుతుందని, లేనిపోని భ్రమల్లో పడి, అందుబాటుకొచ్చిన అవకాశాల్ని వదులుకోవడం అంత తెలివైన పనిలా అనిపించలేదు సుందర్రామయ్యకు. తన ప్రయత్నాలు మొగ్గలుగానే త్రుంచి వేయబడుతున్నాయి కాబట్టి, ఎక్కడికక్కడ సరిపెట్టుకోవడం మంచిది' అనుకున్నాడు. విషయం అంతా చెప్పి సుందరినడిగితే 'మీ యిష్టం నాన్నా!' అంది. భార్య కూడా తలూపింది కొడుకూ సరేనన్నాడు.

'ఈ సంబంధం ఖాయం చేసుకుందాం' అని పరమేశంతో చెప్పాడు సుందర్రామయ్య.

ఆ మాటకోసమే ఎదురుచూస్తున్న పరమేశం 'లాంఛనప్రాయంగా పెళ్ళిచూపులకొస్తాం. అప్పుడు అన్ని విషయాలు ఫైనలైజ్ చేసుకోవచ్చు' అని చెప్పాడు.

భార్య, కొడుకుతో పాటుఇద్దరు మధ్యవర్తులతో సహా వచ్చాడు.

ఎక్కడైనా బావే కానీ వంగతోట దగ్గర మాత్రం, పరమేశం బావకాదన్న సంగతి అప్పుడుగాని బయట పడలేదు.

ఆ మాట ఈ మాట అయ్యాక 'వాళ్ళింతిస్తామన్నారు. వీళ్ళింతిస్తామన్నారు. మన్మ కొంతైనా కట్నం ఇవ్వకపోతే, నలుగురిలోనూ అబ్బాయికి నామోషీగా వుంటుంది' అన్నాడు.

సుందర్రామయ్యకు అప్పటికి గాని పరమేశం లౌక్యం అర్థం కాలేదు. 'మీరు అడిగినా అడగకపోయినా, అమ్మాయికి నేనింత కట్నం ఇవ్వాలను కుంటున్నాను' అన్నాడు.

తాను ఆశించిన ఫిగర్ కంటె రెట్టింపు ఫిగర్ సుందర్రామయ్య నోటివెంట రాగానే పరమేశం మనసు ఎగిరి గంతేసింది. 'మరోమాట బంగారం ఎంత పెడతారో కూడా చెప్పేస్తే..." అడిగాడు.

'అమ్మాయి వంటిమీద పది తులాలు వుంది. అదే మేము పెట్టే బంగారం' అన్నాడు సుందర్రామయ్య. 'వెండి సామాన్లు సరే అంతా ఇంట్లోనే వున్నదే. ప్రత్యేకంగా కొనాల్సిన అవసరం లేదు' అన్నాడు తిరిగి.

'మరి మీ పేరనున్న ఆ ఇల్లుకూడా అమ్మాయిపేర పెట్టేస్తే.. 'ఆగాడు పరమేశం.

దెబ్బతిన్నట్టు చూశాడు సుందర్రామయ్య. 'పరమేశం ఆశకు అంతు లేకుండా పోతోంది' అనుకున్నాడు. మనసుకు తగిలిన గాయం మరింతగా పెద్దదవుతోంది పరమేశం స్వార్థాన్ని చూసి. ●

## పాపం చక్రి



'సత్య' సినిమా హిట్ కావడంతో హీరో జె.డి.చక్రవర్తి ఇప్పుడు బాలీవుడ్‌లో ఒక వెలుగు వెలుగుతున్నాడు. అయితే బాలీవుడ్ హీరోయిన్లు మహా ముదుర్లు అన్న సంగతి తెలియని చక్రి ఈ మధ్య మయూరి కాంగో అనే హీరోయిన్ కళ్ళలోకి మాటిగా చూస్తూ 'అబ్బా నీవెంత అందంగా వున్నావ్!' అని కాంప్లిమెంట్ ఇచ్చాడు. మరి ఏమీ మాట్లాడకపోతే మర్యాదగా వుండదు కదా! అనుకున్న మయూరి 'మీరూ ఎంతో ఛార్మింగ్‌గా, అచ్చం మా నాన్నలా వున్నారు! అని ఒక ఝలక్ ఇచ్చేసరికి పాపం చక్రికి నోట మాట రాలేదు.

